# కళాశాల సేవా శిబిరం




మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

కాచిగూడ, న్యూస్‌టుడే: కాచిగూడలోని భారత్ ఇన్‌స్టిట్యూట్
ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల వారు ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం నిర్వ
హించారు. జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహించిన కార్య
క్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటరమ
ణారెడ్డి హాజరయ్యారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు
చేసిన వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని తెలి
పారు. కార్యక్రమంలో భారత్ విద్యా సంస్థల ఛైర్మన్ వేణుగోపాల్
రెడ్డి, యాదయ్య, రాజరెడ్డి, విక్రమ్‌కుమార్‌గౌడ్, కళాశాల ఎన్‌ఎస్
ఎస్ అధికారి రామచంద్రు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాగుణం అలవర్చుకోవాలి




శిబిరంలో మాట్లాడుతున్న సీఐ సత్తువెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్: విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవరుచు కోవా లని, నిస్వార్థంగా సేవ చే యడంతోనే జీవితానికి సార్థకత చేకూరుతుందని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సత్తువెంకట రమణారెడ్డి అన్నారు. మండలంలోని తులేకలాన్‌లో భారత్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవా శిబిరంలో చేరి గ్రామాల్లో సేవ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించి గ్రామీణుల్లో చైతన్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి యాదగిరి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, వార్డుసభ్యులు రామకృష్ణ, ప్రేమలత, అచ్చన కృష్ణ, బోడ ఊర్మిళ, శోభ, యువజన సంఘాల సభ్యులు వీరేశ్ పాల్గొన్నారు.

46 38% 7:09

ంధ్రజ్యోతి 7/20




మాట్లాడుతున్న వెంకట రమణారెడ్డి

# సేవా గుణం అలవర్చుకోవాలి

**- పట్నం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి**

**ఇబ్రహీంపట్నం :** విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవరచుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో భారత్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి రామచంద్రం మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే ఈ శిబిరంలో విద్యార్థులు ప్రజలతో మమేకమై వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. సర్పంచ్ చిలుకల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసాని రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌గౌడ్, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి రుణాలందిస్తున్నాం

# విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

తులేకలాన్(ఇబ్రహీంపట్నం గ్రామీణం): విద్యార్థులు చదువుతో పాటు సేవాగుణం అలవర్చుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకట రమణారెడ్డి సూచించారు. సోమవారం భారత్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని తులేకలాన్‌లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచి చిలుకల యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంతో విద్యార్థులకు సామాజిక స్పృహతో పాటు ఇతరులకు సాయపడే గుణం అలవడుతుందన్నారు. జాతీయ సేవా పథకంతో విద్యార్థులు గ్రామాల్లో సామాజిక సేవ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌గౌడ్, వార్డు సభ్యులు రామకృష్ణ, ప్రేమలత, కృష్ణ, ఊర్మిళ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం



దంతాలను పరీక్షిస్తున్న వైద్యుడు

**కాచిగూడ:** జాతీయ సేవా పథకంలో భాగంగా భారత్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం కాచిగూడలోని భారత్ విద్యా సంస్థలకు చెందిన భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ విద్యార్థులు, లైఫ్‌కేర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏటా తమ కళాశాల ఆధ్వర్యంలో ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని భారత్ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యాదయ్య, రాజిరెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి టి.రామచంద్రు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

**- మాజీ డీజీపీ ప్రసాదరావు**



మాట్లాడుతున్న ప్రసాదరావు

**ఆదిభట్ల:** విద్యతో పాటు సామాజిక సేవా దృక్పథం బాల్యంనుంచే అలవాటు చేసుకోవాలని ఉమ్మడి ఆంధ్రపదేశ్ రాష్ట్ర మాజీ డీజీపీ ప్రసాదరావు విద్యార్థులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులే కలాన్ గ్రామంలో వారంరోజులుగా సాగుతున్న జాతీయ సేవా శిబిరం(ఎన్ఎస్ఎస్)శనివారం ముగిసింది. మండల పరిధిలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే నిర్వహించిన శిబిరం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ డీజీపీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రజల వికాసానికి సాంకేతిక విద్యార్థుల సేవలు ప్రశంసనీయమని అభినందించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తాము చేసే పరిశోధనల్లో వ్యవసాయం, అనుబంధ రంగాలకుపయోగపడే నూతన ఆవిష్కరణలకు జీవంపోయాలన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి, వార్డుసభ్యులు శివరాణి, ప్రేమలత, లావణ్య, జంగారెడ్డి, క్రిష్ణ, నగేష్, రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామచంద్ర, రవికృష్ణ తదితరులున్నారు.

## గ్రామీణులకు సాంకేతిక సహకారం అవసరం

**- తులేకలాన్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాజీ డీజీపీ ప్రసాద్‌రావు**



ముగింపు సందర్భంగా విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో మాజీ డీజీపీ ప్రసాద్‌రావు

ఇబ్రహీంపట్నంరూరల్: గ్రామీణ వికాసానికి సాంకేతిక విద్యార్థుల సహకారం అవసర మని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డీజీపీ ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని తులేకలాన్‌లో వారంరోజులుగా భారత్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కొనసాగిన జాతీయ సేవా శిబిరం శనివారం ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి ప్రసాద్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..దేశానికి పల్లెలే పట్టు కొమ్మలని అటువంటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలాయధారమైన వ్యవసాయం, కులవృత్తులు, చేతివృత్తులకు సాంకేతిక సహకారం అందించే పల్లె ప్రజల అభివృద్ధి వేగవంతమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చేసిన పరిశోధనల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు ఉపయోగపడే విధంగా నూతన ఆవిష్కరణలపట్ల దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలలో మహిళలు స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నారని వారికి తగు చేయూతనందించే విధంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తగు కార్యక్రమాలు రూపొందించాలని ఆయన తెలిపారు. నూతన పద్ధతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మలిచేందుకు అవసరైన సాంకేతిక సహకారం రైతన్నలకు అందింతే వ్యవసాయం పండుగలా మారడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి, వార్డుసభ్యులు శివరాణి, ప్రేమలత, లావణ్య, జంగారెడ్డి, కృష్ణ, నాగేష్, రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారుల రాంచంద్రం, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల వికాసానికి విద్యార్థుల సహకారం అవశ్యం



**మొదటిపేజీ తరువాయి...** నూతన పద్ధతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మలిచేందుకు అవసరమైన శాస్త్ర, సాంకేతిక సహకారం రైతన్నలకు అందించే వ్యవసాయం పండుగలా మారడం ఖాయమని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల సేవా శిభిరంలో చేరి గ్రామీణ ప్రజలతో మమేకమవడం అభినందనీయమని , పల్లె ప్రజలకు సేవచేస్తే తప్పక పుణ్యందక్కుతుందని చెప్పారు. విలువలు, అనుబంధాలతో కూడిన గ్రామీణ జీవన విధానం అనుసరణీయమని, విద్యార్థులు వాటిని స్వీకరించి ఆచరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి, వార్డు సభ్యులు దొడ్డి శివరాణి, బాకారం ప్రేమలత, చెనమోని లావణ్య, సామ జంగారెడ్డి, అచ్చన కృష్ణ, పంబలి నగేష్, కొర్వి రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ అధికారులు రామచంద్రు, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వికాసానికి దోహదపడాలి



విద్యార్థులతో మాజీ డీజీపీ ప్రసాదరావు తదితరులు



ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపులో మాట్లాడుతున్న ప్రసాదరావు

## మాజీ డీజీపీ ప్రసాదరావు

**ఇబ్రహీంపట్నం రూరల్ :** గ్రామీణ ప్రజల వికాసానికి ఇంజనీరింగ్ విద్యార్థుల సహకారం అవసరమని మాజీ డీజీపీ డాక్టర్ ప్రసాదరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్ గ్రామంలో వారం రోజులుగా కొనసాగిన భారత్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల జాతీయ సేవా శిబిరం (ఎన్ఎస్ఎస్) శనివారం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసాదరావు మాట్లాడుతూ.. దేశానికి పల్లెలే పట్టుగొమ్మలని, అటువంటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన వ్యవసాయం, కుల వృత్తులు, చేతి వృత్తులకు సాంకేతిక సహకారం అందితే పల్లె ప్రజలు అభివృద్ధి సాధిస్తారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తాము చేసే పరిశోధనల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణల పట్ల దృష్టిసారించాలని కోరారు. గ్రామాలలో మహిళలు స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదుగుతుతన్నారని, వారికి తగు చేయూత ఇవ్వాలని చెప్పారు. నూతన పద్ధతులలో వ్యవసాయాన్ని లాభసాటిగా మలిచేందుకు అవసరమైన శాస్త్ర సాంకేతిక సహకారం రైతన్నలకు అందితే వ్యవసాయం పండుగలా మారడం ఖాయమన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల సేవా శిబిరంలో చేరి గ్రామీణ ప్రజలతో మమేకమవడం అభినందనీయమన్నారు. విలువలు, అనుబంధాలతో కూడిన గ్రామీణ జీవన విధానం అనుసరణీయమని, విద్యార్థులు వాటిని ఆచరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఉప సర్పంచ్ బాసాని రాజీరెడ్డి, వార్డు సభ్యులు శివ రాణి, బాకారం ప్రేమలత, చెనమోని లావణ్య, సామ జంగారెడ్డి, కృష్ణ,పంబలి నగేష్,కొర్వి రామ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారులు రామచంద్రు, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల వికాసానికి సాంకేతిక విద్యార్థుల సహకారం

- మాజీ డీజీపీ ప్రసాద్‌రావు
- తుల్లెకలాన్‌లో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

గ్రామీణ ప్రజల వికాసానికి సాంకేతిక విద్యార్థుల సహకారం అత్యంత అవశ్యకమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ ప్రసాదరావు అన్నారు. తుల్లెకలాన్‌లో వారం రోజులుగా కొనసాగిన భారత్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల జాతీయ సేవా శిబిరం శనివారం ముగిసింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి పల్లెసీమలు పట్టుకొమ్మలని, అటువంటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన వ్యవసాయం, కులవృత్తులు, చేతివృత్తులకు సాంకేతిక సహకారం ఎంతో అవసరమన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. విద్యార్థులు తాము చేసే పరిశోధనల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణల పట్ల దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో మహిళలు స్వతంత్ర ఆర్థికశక్తిగా ఎదుగుతున్నారని, వారికి తగు చేయూతనందించే విధంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తగు కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. నూతన పద్ధతుల్లో వ్యవసాయాన్ని లాభసాటి పరిచేందుకు అవసరమైన శాస్త్ర సాంకేతిక సహకారం రైతన్నలకు అందితే వ్యవసాయం పండుగల మారడం ఖాయమని అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు సేవా శిబిరంలో చేరి గ్రామీణ ప్రజలతో మమేకం అవ్వడం అభినందనీయమని అన్నారు. విలువలు, అనుబంధాలతో కూడిన గ్రామీణ జీవన విధానం అనుసరణీయమని, విద్యార్థులు వాటిని స్వీకరించి చర్చించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, వార్డు సభ్యులు శివరాణి, ప్రేమలత, లావణ్య, జంగారెడ్డి, కృష్ణ, నగేష్, రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారులు రామచంద్రు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాజీ డీజీపీ ప్రసాద్‌రావు

# దేశ పునర్నిర్మాణంలో యువత భాగస్వామ్యం

**కాచిగూడ, న్యూస్‌టుడే:** దేశ పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని సాంస్కృతిక్ గౌరవ్ సంస్థాన్ దక్షిణ భారత అధ్యక్షుడు, 'అజేయ భారత్, అభయ భారత్' ముఖ్య సలహాదారు ప్రొఫెసర్ జీఎస్ మూర్తి అన్నారు. సాంకేతిక విద్యతో పాటుగా సామాజిక, నైతిక విలువలను యువత అలవర్చుకోవాలని సూచించారు. మంగళవారం కాచిగూడలోని భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (బీఐఈటీ)లో 'జాతీయ సేవా పథం' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయ వారసత్వం తదితర అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భారత్ విద్యాసంస్థల ఛైర్మన్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్ జి.కుమారస్వామిరావు, ప్రిన్సిపల్ సోని, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జీఎస్ మూర్తిని సత్కరిస్తున్న విద్యాసంస్థల ప్రతినిధులు

DAILY शुभ लाभ
खबरें जो सोच बदल दे

# ड्रिल और गार्ड ऑफ ऑनर प्रतियोगिताओं का आयोजन सम्पन्न



**हैदराबाद, 20 जनवरी (शुभ लाभ ब्यूरो)।** भारत इंजीनियरिंग एवं प्रौद्योगिकी संस्थान, मंगलपल्ली, इब्राहीमपटनम के अध्यक्ष सीएच वेणुगोपाल रेड्डी की उपस्थिति में ड्रिल और गार्ड ऑफ ऑनर प्रतियोगिताओं का आयोजन संपन्न हुआ, जिसमें सैन्य उत्कृष्टता, अनुशासन और दृढ़ता का प्रदर्शन बेहतरीन तरीक़े से किया गया। कार्यक्रम के अध्यक्ष ने कैडेट्स के अनुशासन और राष्ट्रभक्ति की भावना को देखते हुए भविष्य में भी उन्हें इसी अनुशासन और प्रतिबद्धता के साथ आगे बढ़ने का आह्वान किया।

संस्थान में हुए ड्रिल और गार्ड ऑफ प्रतियोगिताओं ने सभी को आकर्षित किया। इस कार्यक्रम का आयोजन 1 (टी) ईएमई एनसीसी इकाई, सिकंदराबाद के सौजन्य से संपन्न हुआ। इसके मुख्य अतिथि थे भारत इंजीनियरिंग एवं प्रौद्योगिकी संस्थान, मंगलपल्ली, इब्राहीमपटनम और अन्य शिक्षण संस्थानों में सरकारी पोलिटेक्निक, मासाब टैंक और सरकारी इंस्टिट्यूट ऑफ़ इलेक्ट्रॉनिक्स मारेडपल्ली ने इन प्रतियोगिताओं में भाग लिया और इन संस्थाओं ने राष्ट्रीय कैडेट कोर के सिद्धांतों के प्रति उनकी समर्पणशीलता को समर्पित किया।

प्रतियोगिताओं की शानदार टीमवर्क, सटीकता और सैन्य परम्पराओं का पालन करने की क्षमता विजेताओं ने बखूबी दिखायी। यह घड़ी सिर्फ प्रतिस्पर्धा की भावना का नहीं, बल्कि सभी इकाइयों के बीच अनुशासन और एकता के महत्व को रेखांकित करने की मजबूती प्रदान करने की थी। ड्रिल और गार्ड ऑफ ऑनर प्रतियोगिताएँ इन संस्थाओं द्वारा प्रदान की गई प्रतिबद्धता और प्रशिक्षण की पुनरावृत्ति का साक्षात्कार है जो प्रतिस्पर्धा की आत्मा का जश्न नहीं, बल्कि भागीदार कैडेट्स के बीच गर्व और सजगता को मजबूती से समर्थित करता है।